12కు అంగన్‌వాడీల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - సీతానగరం

సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 8 నుంచి అంగన్‌వాడీలు చేపట్టేందుకు సిద్ధమైన సమ్మెను ఈ నెల 12కి వాయిదా పడింది. అంగన్‌వాడీల సమ్మె సన్నాహక పోరాటంలో భాగంగా గురువారం మండలంలోని ముగ్గళ్లలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీలు వినితిపత్రాన్ని అందించారు. తుపాను ప్రభావంతో ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సమ్మెను 12వ తేదీకి వాయిదా వేసినట్లు కోరుకొండ ప్రాజెక్ట్ అంగన్‌వాడీల యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.సుబ్బలక్ష్మి తెలిపారు. 12 నుంచి జరిగే సమ్మెలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రోహిణి, వెంకటలక్ష్మి, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన మాతృవందన యోజన

- వేధిస్తున్న సాంకేతిక సమస్యలు
- నగదు కోసం అర్హుల ఎదురు చూపులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

మాతృవందన యోజన కార్యక్రమం జిల్లాలో నత్తనడకన సాగుతోంది. మాతాశిశు మరణాలు తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి మాతృవందన యోజన (పిఎంఎంవివై) పథకాన్ని అమలు చేస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు, బిడ్డలకు పౌష్టికాహారం, టీకాలు, మందులకు అవసరమైన నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం జిజిహెచ్‌లతో పాటూ, ఏడు ఏరియా ఆస్పత్రులు, 27 సిహెచ్‌సిలు, 128 పిహెచ్‌సిలు ఉన్నాయి.

తూర్పు గోదావరి జిల్లాలో ప్రతినెలా 800 నుంచి 900 వరకు గర్భిణులు నమోదు అవుతున్నారు. కాన్పులు కూడా అదే స్థాయిలో జరుగుతుంటాయి. మాతృ వందన యోజన పథకానికి 2023 ఏప్రిల్ ఒకటి నుంచి నవంబర్ 30 వరకు 5,900 మంది దరఖాస్తు చేసుకోగా 5,028 మంది రిజిస్ట్రేషన్ పూర్తయింది. వీరిలో 2442 మందికి ఆ పథకం ఫలాలు లభించాయి. రెండవ కాన్పులో ఆడపిల్ల పుట్టిన వారికే ఈ పథకం వర్తిస్తుంది. ఆ విధంగా 4182 మంది దరఖాస్తు చేసుకోగా 2674 మంది రిజిస్ట్రేషన్ పూర్తయింది వీరిలో 1379 మందికి మాత్రమే పథకం ఫలాలు లభించాయి.

వేధిస్తున్న సాంకేతిక సమస్యలు

మహిళలకు వివాహమయ్యే వరకు పుట్టింటి పేరే ఉంటుంది. వివాహ అనంతరం పేరు మారుతుంది. అయితే ఆధార్ కార్డులోనూ పాత పేరే ఉండటంతో సమస్య ఎదురవుతోంది. కొందరు మనుగడలో లేని బ్యాంకు ఖాతా నంబర్లు ఇస్తున్నారు. ఆధార్, ఫోన్ నెంబర్ అనుసంధానం కాకపోవడం, ఇకెవైసి లేకపోవడం వంటి వాటివల్ల పూర్తిస్థాయిలో అమలు కావట్లేదు. ప్రసవానికి మహిళలు పుట్టింటికి వెళ్లడం ఆనవాయితీ. ఈ సమయంలో వివరాలు నమోదు కావడం లేదు. ఎఎన్ఎంలకు సమాచారం ఇవ్వకపోవడం, ఇచ్చిన వివరాలు అసంపూర్తిగా ఉండటంతో సాయానికి దూరమవుతున్నారు. సుమారు 20 శాతం మందికి అసలు ఈ పథకం ఉన్నట్లే సమాచారం కూడా లేదు.

పథకం అమలు ఇలా

ప్రధానమంత్రి మాతృ వందన యోజన 2017 జనవరి 1 నుంచి ప్రారంభమైంది. ఈ పథకం కింద గ్రామీణ గర్భిణులకు మొదటి కాన్పునకు రూ.6 వేలు, నగర వాసులకు రూ.5,600 ఇవ్వాలి. ఇప్పటి వరకు జిల్లాలో 1.10 లక్షల మందికి ఈ పథక ఫలాలు అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గడిచిన ఆరు నెలలుగా గర్భిణుల విరాలు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. నమోదు అయినా చాలా మందికి డబ్బులు జమకాలేదు.

విడతల వారీగా సాయం అందించాలి ఇలా

గర్భం దాల్చిన 12 వారాల్లోగా పేరు నమోదు చేసుకుంటే రూ.1000 ఇస్తారు. అనంతరం 7 నెలల్లోగా టీటీ రెండు డోసులు, 200 ఐరన్ మాత్రలు వేసుకోవడం పూర్తయితే రూ.2 వేలు అందిస్తారు. పట్టణ ప్రాంతాల్లో మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే రూ.600, గ్రామీణ మహిళలకు రూ.1,000 చొప్పున ఇస్తారు. అనంతరం పుట్టిన బిడ్డ జీరో డోసుతో మొదలుకొని నెలవారీ టీకాలు పెంటావాలెంట్ 3 డోసులు పూర్తయితే వారి ఖాతాలో రూ.2 వేలు జమ చేస్తారు. ప్రభుత్వం సాయాన్ని నాలుగు విడతలుగా చెల్లిస్తుంది. మొదటి, రెండు, నాలుగు విడతల బాధ్యత ఎఎన్ఎంలు చూస్తారు. మూడో విడత బాధ్యత ఆస్పత్రి అధికారులు పరిధిలో ఉంటుంది ఏ విడత రిజిస్ట్రేషన్ పూర్తయితే ఆ మేరకే డబ్బులు జమవుతాయి.

మహిళా లబ్ధిదారురాలికి ఆటో తాళాన్ని అందిస్తున్న కలెక్టర్ మాధవీలత, చందన నాగేశ్వర్

మహిళల స్వయం ఉపాధికి చేయూత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

'ఉన్నతి మహిళా శక్తి' ద్వారా మహిళలకు స్వయం ఉపాధికి చేయూతను ఇస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వద్ద వైఎస్ఆర్ క్రాంతిపథం - ఉన్నతి మహిళా శక్తి కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఆరుగురు మహిళా లబ్దిదారులకు రూ.18.84 లక్షల తో ఆటో రిక్షాలను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం బలపడుతుందనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సామాజికవర్గాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఉన్నతి కార్యకలాపాల కింద వడ్డీ రహిత రుణం ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆరుగురు స్వయం సహాయక సంఘాల మహిళలకి ఉన్నతి మహిళాశక్తి కార్యక్రమంలో రూ.18,84,116 వ్యయంతో కొనుగోలు చేసిన 6 ఆటోలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఇందులో లబ్ధిదారుల వాటా గా కేవలం 10 శాతం చెల్లించాల్సి ఉందన్నారు. కాగా మిగిలిన 90 శాతం రుణం ఉన్నతి కార్యక్రమం ద్వారా మొత్తం - రూ.17,32,000 బ్యాంకు రుణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎపి గ్రీనింగ్ అండ్ సుందరికరణ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా జిల్లాలో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి పి.వీణాదేవి, డిపిఒ జెవి.సత్యనారాయణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి.సువర్ణ, ఎమ్.భాను ప్రకాష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

సాకా సురేష్‌కు పీస్ ఐకాన్ ఇంటర్నేషనల్ అవార్డు

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామానికి చెందిన సామాజిక వేత్త సాకా సురేష్‌కు పీస్ ఐకాన్ ఇంటర్నేషనల్ పురస్కారం లభించింది. డిసెంబర్ 4న ఇంటర్నేషనల్ వాలంటరీస్ డే సందర్భంగా చెన్నై టి నగర్ సోషల్ క్లబ్ లో జరిగిన గ్లోబల్ పీస్ సమ్మిట్ 2023 కార్యక్రమంలో చెన్నై లోని అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ డాక్టర్ మధుకిషన్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. విభిన్న రంగాల్లోని ప్రతిభావంతులైన వారికి అందించే పురస్కారాల్లో సామాజిక అంశం కేటగిరిలో ఈ అవార్డు దక్కినట్లు శాకా సురేష్ తెలిపారు. దశాబ్ద కాలంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, కరోనా విపత్తు సమయంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపికైనట్లు సురేష్ తెలిపారు.

అవార్డును అందుకుంటున్న సురేష్

హ్యాండ్ బాల్ పోటీలకు చాగల్లు విద్యార్థులు

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు చాగల్లు జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని స్కూల్ పిడి జె.విజయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఏలూరు పోలీస్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ ఎంపికలో తమ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం ద్వారా రాష్ట్ర స్థాయికి 5గురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జి.జాహ్నవి, ఆర్.నవ్య, కె.జ్ఞానేశ్వరి, ఎస్.బేగం, టి.ప్రసన్న, వి.అభిరామ్ లను పాఠశాల హెచ్‌ఎం వీర్రాజు, ఎంఇఒ వి.ఖాదర్ బాబు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పిఇటిలు ముని, ప్రేమ్ అభినందించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నష్టాన్ని మిగిల్చిన తుపాను

ప్రజాశక్తి - దేవరపల్లి

తుపాను కారణంగా మండలానికి చెందిన రైతులు భారీ నష్టాన్ని చవి చూశారు. వర్షం కారణంగా వందలాది ఎకరాల్లో వరి పంటతోపాటు, ఇతర వాణిజ్య పంటలు నీట మునిగాయి. వర్షం తగ్గడంతో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు కె.విజయ్, జి.రమేష్ పర్యటించి నష్టాన్ని అంచనా వేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. ఈ సందర్భం గా వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడు తూ వరి పంట 710 ఎకరాల్లోనూ, అరటి 198.50 ఎకరాల్లోనూ, మిర్చి, కూరగాయలు 53.40 ఎకరాలు, వేరు శనగ 130 ఎకరాలు, మొక్కజొన్న 10 ఎకరాలు, చెరుకు 20 ఎకరాలు, టుబాకో 400 ఎకరాల్లోనూ నీట మునిగి నష్టం వాటిల్లిందని తెలిపారు. పంట నష్టంకు సంబంధించిన నివేదికను ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని, రైతులకు నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని 33 కెవి చొప్పెళ్ల, కడియపులంక ఫీడర్, 11 కెవి పొట్టిలంక ఫీడర్‌లో వార్షిక మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని రూరల్ విద్యుత్ శాఖ ఇఇ దాట్ల శ్రీధర్ వర్మ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్ర వారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, కావున విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - సీతానగరం

తుపాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకోవాలని మాజీ మంత్రి, టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంటు అధ్యక్షుడు కెఎస్ జవహర్ విజ్ఞప్తి చేశారు. గురువారం కోరుకొండ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ తుపాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. రైతులకు జరిగిన నష్టానికి, ప్రజల కష్టాల పాలు కావడానికి సిఎం జగన్ రెడ్డి నిద్రావస్థే కారణమని ధ్వజమెత్తారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ సహా ఇతర వనరుల దోపిడీ కోసం చేస్తున్న ముందస్తు పథక రచనలో సగం కూడా తుపాన్ బాధితులను కపాడేందుకు దృష్టి పెడితే ఇంతటి నష్టం జరిగేది కాదనానరు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 10 శాతం వరిపైరు మాత్రమే రైతుల చేతికి అందిందని, మిగిలిందంతా నీళ్లపాలయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరితోపాటు మిర్చి, పత్తి, పొగాకు పంటలు కూడా బాగా దెబ్బతిన్నాయని అన్నారు. కళ్ల ముందే కష్టపడి పండించిన పంట నీళ్లపాలై కుమిలిపోతున్న రైతుకు కావాల్సింది కేజీ ఉల్లిగడ్డలు, కేజీ బంగాళా దుంప గడ్డలు, వెయ్యి, రెండు వేల ఆర్థికసాయం కాదని, ప్రజలు కోరుకునేది ఏమిటో తెలుసుకోవాలంటే జగన్ రెడ్డి నీటమునిగిన పంటపొలాలు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు తిరుపతి, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని పంటలు దారుణంగా దెబ్బతిన్నాయని, రాష్ట్రంలో ఇంత నష్టం జరగడానికి కారణం ముమ్మాటికీ సిఎం జగన్ రెడ్డేనని విమర్శించారు. ప్రభుత్వం సకాలంలో స్పందించలేదని, ఆర్‌బికెలు, అధికార యంత్రాంగం రైతుల్ని చైతన్యవంతులను చేయడంలో విఫలం అయ్యిందన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో వచ్చిన తుపాన్లు, విపత్తులు వల్ల జరిగిన నష్టం కళ్లముందు కనిపిస్తున్నా జగన్ రెడ్డి మిచౌంగ్ తుపాన్‌ను ఎదుర్కోవడానికి ఎలాంటి ముందుస్తు చర్యలు చేపట్టలేదన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు తనకాల నాగేశ్వరరావు, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



వరి కంకులను చూపిస్తున్న మాజీ మంత్రి జవహర్, చిత్రంలో వెంకటరమణ చౌదరి

బాధితునికి ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్

వైద్య ఖర్చుల కోసం ఆదిరెడ్డి సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 46వ డివిజన్‌లోని ఆనంద్‌నగర్‌కు చెంది న శివకోటి దుర్గా ప్రసాద్ కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారో గ్యానికి గురయ్యాడు. స్థానిక టిడిపి నాయకుల ద్వారా సమా చారాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున రూ. 27 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అర్బన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, టిడిపి నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ మొకమాటి సత్యనారాయణ, బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు పాల్గొన్నారు.

పొలాల్లో నీరు దిగేలా చూసుకోవాలి

ప్రజాశక్తి - కడియం

తుపాన్ వల్ల కురిసిన భారీ వర్షం పొలాల్లో ఉండిపోయిందని, ఆ నాటిని బయటకు పంపేందుకు రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాస్త్ర వేత్త డాక్టర్ డివిఎస్. రాజు సూచించారు. మండ లంలోని జేగురుపాడు, పొట్టిలంక, వీరవరం గ్రామాల్లో పువ్వులు, కూరగాయలు, అరటి పంటలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పొలంలో నిలిచిన నీటిని సత్వరమే బయటకు పంపించాలని రైతులకు సూచించారు. వర్షాలు తగ్గిన వెంటనే 19-19-19 లేదా 13-0-45 వంటి పోషక ఎరువులను పంటపై పిచికారి చేయాలని, అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలు కూడా పిచికారి చేసుకోవాలని సూచించారు. నేల ఆరిన తర్వాత రసాయనిక ఎరువులు వేసుకోవాలని తెలిపారు. లిల్లీ పువ్వుల తోటలో పూర్తిగా నీటిని తీసివేసిన తర్వాత ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి రెండు గ్రాములు, ప్లాంటమైసిన్ రెండు గ్రాములు లీటర్ నీటికి ముఖ్యంగా సూక్ష్మ ఎరువులు బోరాక్స్ స్ప్రే చేసుకోవడం ద్వారా పంట నష్టం అనేది తగ్గించుకోవచ్చన్నారు. నర్సరీ మొక్కల్లో నిల్వ ఉన్న నీటిని సత్వరమే బయటికిపోయే మార్గాలను చూడాలన్నారు. ఈ పర్యటనలో శాస్త్రవేత్త డాక్టర్ మాధవన్, డాక్టర్ రాంపాల్, కడియం ఉద్యాన అధికారి డి.సుధీర్ కుమార్, ఉద్యాన విస్తరణ అధికారి కె.శివ గణేష్, గ్రామ ఉద్యాన సహాయకులు కోటేశ్వరరావు, సుధీర్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

9 నుంచి నన్నయలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడా సంరంభం

- 11 రాష్ట్రాల నుంచి రానున్న వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు
- నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె. పద్మరాజు వెల్లడి

ప్రజాశక్తి - రాజగనగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిసెంబర్ 9 నుంచి 12వ తేదీ వరకూ సౌత్ అండ్ వెస్ట్ జోన్స్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 నిర్వహిస్తున్నామని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం యూనివర్సిటీలో వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా ఈపోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, గోవా వంటి ప్రాంతాలలోని సుమారు 90 యూనివర్సిటీల నుంచి మెన్ టీమ్స్, 80 యూనివర్సిటీల నుంచి ఉమెన్ టీమ్స్ పాల్గొంటాయని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. 9న యూనివర్సిటీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ పోటీల్లో మంత్రులు ఆర్‌కె.రోజా, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్ రామ్, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఎపి వైస్ ఛైర్మన్, ఎండి పి.ధ్యానచంద్ర, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నోలజీ అండ్ మేనేజ్మెంట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్.రాజు, జెఎన్‌టియుకె విసి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గవర్నింగ్ బాడీ మెంబర్, అర్జున అవార్డీ నీలంశెట్టి లక్ష్మీ, వెయిట్ లిఫ్టింగ్ ఒలింపియన్ ఎంవి.మాణిక్యాలు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

కార్టూ'నిజం'



అనాథ విద్యార్థికి అండగా చందన

విద్యార్థినితో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వివిధ అనారోగ్య కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన ఓ విద్యార్థినికి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అండగా నిలిచారు. ఆమె ఎంతవరకూ చదివితే అంతవరకూ తాను బాధ్యత తీసుకుంటానని ఆ బాలికకు భరోసా ఇచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు లెప్రసీ కాలనీకి చెందిన ఆశాజ్యోతి అనే విద్యార్థిని 10వ తరగతి చదువుతోంది. అయితే ఆమె తల్లిదండ్రులు వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న చందన నాగేశ్వర్ ఆమె ఉజ్వల భవిష్యత్తుకు తన వంతు సాయం చేయాలని నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం ఆమెకు అవసరమైన కొంతమొత్తంలో ఆర్థిక సాయాన్ని అందించారు. భవిష్యత్‌లో ఆమె ఎంత వరకూ చదువుకుంటే అంతవరకూ చదివిస్తానని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజానగరం నియోజకవర్గంలోని ఆయా పోలీస్‌స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో గోకవరం, కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల పిఎస్‌లకు సంబంధించిన సిఐ, ఎస్‌ఐలతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాలా కాలం నుంచి దర్యాప్తు చేయకుండా పెండింగ్లో ఉన్న కేసులపై ఆయన ఆరా తీశారు. జెకెసిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కేసుల కోర్టులో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా షీట్స్‌లోని నిందితులకు తగిన శిక్షపడేలా కృషి చేయాలని, ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేయాలని, సారా, గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని, దర్యాప్తు పూర్తి అయిన కేసుల్లో ఛార్జ్‌షీట్లు వేయడంలో ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రౌడీషీట్ కలిగిన వ్యక్తి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. రాబోయే ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకుని ముందస్తు సమాచారం సేకరించాలని ఆదేశించారు. సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్ ఏరియాలను గుర్తించి ఆ ఏరియాలో గల ట్రబుల్ మాంగర్స్‌ను గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నార్త్ జోన్ ఇన్‌ఛార్జ్ డిఎస్‌పి ఎం.కిషోర్ కుమార్, సిఐ జి.ఉమామహేశ్వరరావు, ఎస్‌ఐలు కాశీ విశ్వనాథం, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.



నేర సమీక్షలో వివరాలను తెలుసుకుంటున్న ఎస్‌పి జగదీష్

నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

తడిసిన వరిపంటను చూపుతున్న సువర్ణరాజు

ప్రజాశక్తి - గోపాలపురం

తుపాను వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని భీమోలు గ్రామంలో తుఫాను వల్ల మునిగిపోయిన పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున రైతులకి భరోసా కల్పించాలన్నారు. లోప భూయిష్టమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని సవరించాలని కోరారు. ప్రభుత్వం పసల్ బీమా పథకం ప్రీమియం చెల్లంచక పోవటం వల్ల కేంద్రం నుంచి రైతులకి రావాల్సిన బీమా సహాయం రాలేదని, కావున ప్రభుత్వమే తక్షణం నష్టపోయిన రైతులకి ఎకరాకు రూ.20 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు గంద్రోతు ఉమామహేశ్వరరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు దాకవరపు.అప్పారావు, నాయకులు ప్రగడ రాంబాబు, గణపతి, రామ్‌లీలా, శాంతి , రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్, పెద్దాపురం

కొవ్వూరు మండలం కాపవరం శివారు గోవర్ధనగిరి మెట్ట సమీపంలో హర్ష టీ హబ్ ఎదురుగా జాతీయ రహదారిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జంగారెడ్డిగూడెం నుంచి కాకినాడ వెళు న్న లారీలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఆ లారీని తనిఖీ చేయగా 12 వేల కేజీల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని నిడదవోలు ఎంఎల్ఎస్ గొడౌన్‌కు తరలించారు. తహశీల్దార్ గొలుగూరి బాపిరాజు ఫిర్యాదు మేరకు సరుకు యజమాని తొండపు శ్రీనివాస రెడ్డి, జంగారెడ్డిగూడెం లారీ యజమాని మహంకాళి శ్రీనివాసరావులపై కేసు నమోదు చేశారు. అలాగే పెద్దాపురం పట్టణంలోని సుబ్బయ్యపేటలోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 10 బస్తాల రేషన్ బియాన్ని గురువారం విఆర్ఒ లీలా ప్రవీణ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంత ప్రజలు సచివాలయానికి ఇచ్చిన సమాచారం మేరకు విఆర్ఒ అక్కడికి వెళ్లి పరిశీలన జరిపి రేషన్ బియ్యంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై తహశీల్దా రులకు నివేదిక పంపిస్తున్నట్లు విఆర్ఒ ప్రవీణ తెలిపారు.

వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ తరచూ భార్యని వేధిస్తున్న భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ర్యాలి గ్రామానికి చెందిన జగత పద్మనాగమణిసాయికుమారికి అదే గ్రామానికి చెందిన జగతరాంబాబుతో 2019లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకలతో పాటు, ఇతర లాంఛనాలు పెట్టి కాపురానికి పంపించారు. వీరి కాపురం కొన్నాళ్లు సజావుగానే సాగింది. వీరికి పాప, బాబు ఉన్నారు. ఇటీవల కాలంలో అదనపు కట్నం తేవాలంటూ అత్త, భర్త ఆమెను వేధిస్తున్నారు. భర్త రాంబాబు రోజూ తాగొచ్చి భార్య పద్మను వేధిస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక ఆమె గురువారం పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

సారా కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వివిధ గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు గురువారం దాడులు నిర్వహించి 30 లీటర్ల స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ పి.అశోక్ మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం బౌరువాకలో బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒమ్మంగిలో ఐదు లీటర్ల సారాతో వ్యక్తిని, తామరాడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని, గోనేడలో 10 లీటర్ల సారాతో మరో వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్నదొర, దొరబాబు, వెంకటేశ్వరరావు, వీరభద్రరావు, రాజు, రాంబాబు ఉన్నారు.

అదుపు తప్పి కారు బోల్తా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరం వద్ద గురువారం హైవేపై కారు అదపుతప్పి బోల్తా కొట్టింది. హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒంగోలుకు చెందిన ఐదుగురు మహిళలు కారులో విశాఖపట్నం వెళ్తున్నారు. రామవరం వద్దకు వచ్చేసరికి హైవే పక్కన ఉన్న డ్రెయినేజీ గట్టును ఢీ కొట్టి బోల్తా కొట్టిందిగీ. కారులో ఉన్న మహిళలు చిన్న, చిన్న గాయాలతో బయటపడ్డారు. వీరిని ప్రయివేటు బస్సులో విశాఖకు పంపేశారు.

752 గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉత్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 36 మండలాల్లోని 752 గ్రామాల్లో విద్యుత్‌ను పునరుద్ధించామని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రాజమహేంద్రవరం సర్కిల్ ఆఫీస్‌లోని ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను 7382299960, టోల్ ఫ్రీ నెంబరు 1912లతో ఏర్పాటు చేశామన్నారు. తుపాను నేపథ్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో 132/33 కెవి సబ్‌స్టేషన్ 1, 33/11 కెవి సబ్‌స్టేషన్లు 102, 33 కెవి. ఫీడర్లు 85, 11 కె.వి. ఫీడర్లు 537, 33 కెవి విద్యుత్ స్తంభాలు-18, 11 కెవి విద్యుత్ స్తంభాలు-254, ఎల్‌టి విద్యుత్ స్తంభాలు 301, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు-178 దెబ్బతిన్నాయని తెలిపారు. వీటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే చర్యల తీసుకుంటామని తెలిపారు.

ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒగా నిర్మలకుమారి

ప్రజాశక్తి - చాగల్లు

మండల ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒగా పి.నిర్మల కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఎంపిడిఒగా పనిచేసిన బొలిశెట్టి రాంప్రసాద్ తూర్పుగోదావరి జిల్లా డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్(ఎపిడి)గా బదిలీపై వెళ్లారు.

తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు పొరండ్ల శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వరి మొక్కజొన్న, వేరుసెనగ, నాటు, బ్యారన్, బర్లీ పొగాకు పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పెట్టుబడి కోసం డబ్బును అధిక వడ్డీలకు తెచ్చి ఖర్చు చేసిన రైతులు నేడు కంట నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రుణాలను రద్దు చేసి వడ్డీలేని రుణాలను ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- కడియం

తుపాను కారణంగా ఇళ్లు ధ్వంసమైన బాధితులకు వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం ఆర్థిక సాయం అందించారు. కడియం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం తరుపున సాయం అందించారు.

సమగ్ర కులగణన ద్వారా మేలు: ఎంపీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి భరత్, కమిషనర్ దినేష్‌కుమార్, తదితరులు

సమగ్ర కులగణన ద్వారా రాష్ట్రంలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మేలు జరుగుతుందని ఎంపి మార్గాని భరత్‌రామ్ అన్నారు. గురువారం స్థానిక ఆనం కళా కేంద్రంలో కుల గణనపై నగర పాలక సం స్థ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ కె.దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో తప్ప స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నేటికీ 'కుల గణన' జరగకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని పార్లమెంటులో గొంతెత్తుతామన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపన జరగాలంటే బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలా న్యాయం జరగాలన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసి సామాజిక వర్గాలు, అలాగే ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జన గణన నిర్వహించే సమయంలోనే కుల గణన కూడా నిర్వహిస్తే సరైన నివేదికలు అందుతాయని అన్నారు. జనాభాలో నాలుగైదు శాతం ఉన్న సామాజిక వర్గీయులు రాజ్యాధికారాన్ని అందిపుచ్చుకుని మిగిలిన 95 శాతాన్ని శాసించడం వల్లే దేశం ఇప్పటికీ 'అభివృద్ధి చెందుతున్న' దేశం గానే ఉందన్నారు. కొంతమంది చేతిలో రాజ్యాధికారం బందీ అయిపోవడంతో స్వాతంత్ర్య ఫలాలు అర్హులకు అందట్లేదన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకూ న్యాయం జరగట్లేదన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక పరమైన చైతన్యం ఏనాడైతే కలుగుతుందో అప్పుడే దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్ కుల గణన జరగాలనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. శాస్త్రీయమైన విధానంలో కుల గణనకు అందరూ సహకరించాలన్నారు. త్వరలోనే కులగణన ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. నాయకులు, వివిధ కులాలకు చెందిన అధ్యక్షులు, నాయకులు అందర్నీ సమన్వయ పరిచి అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నగర కో-ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ట్రైబల్ వేల్ఫేర్ అధికారి కె.శివజ్యోతి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పివిడి.ప్రసాద్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్, రామకృష్ణ, వివిధ కులాకు అధ్యక్షులు, పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

ప్రజాశక్తి - పెరవలి

మంత్రి నాగేశ్వరరావుకు పంట నష్టంపై వివరిస్తున్న రైతు

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని సివిల్ సప్లయిస్ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. కానూరు, ఊసులుమర్రు గ్రామాల్లో నీట మునిగిన వరిపొలాలను స్థానిక ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. తేమ శాతం తేడాను పరిగణలోకి తీసుకొని రైతుకి, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరితగతిని అన్‌లోడింగ్ చేయాలన్నారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ రైతులకు అండగా ప్రభుత్వం ఉందన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. వారి వెంట ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి, సివిల్ సప్లయిస్ అధికారి, తహశీల్దార్, ఎఒ తదితరులున్నారు.

పెందుర్తి వెంకటేష్‌కు పలువురి పరామర్శ


మాజీ ఎంఎల్ఎ వెంకటేష్ తండ్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బొడ్డు

ప్రజాశక్తి - సీతానగరం

పితృ వియోగంతో బాధపడుతున్న రాజనగరం మాజీ ఎంఎల్ఎ పెందుర్తి వెంకటేష్‌ను పలువురు గురువారం పరామర్శించారు. ఆయన తండ్రి డాక్టర్ పెందుర్తి రామచంద్రరావు ఇటీవల మరణించిన విషయం విదితమే. పలువురు నాయకులు రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెందుర్తి వెంకటేష్‌కు, కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన్ని పరామర్శించిన వారిలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాజమండ్రి పార్లమెంటు అధ్యక్షుడు కెఎస్.జవహర్, రాజనగరం టిడిపి ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇళ్లను పరిశీలించిన మద్దిపాటి

ప్రజాశక్తి -దేవరపల్లి

తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దేవరపల్లి మండలం సంగాయిగూడెం గ్రామంలో ఇల్లు కూలిపోయిన బాధితులను టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తుపాను దాటికి కూలిపోయిన ఇండ్లను సందర్శించి వారిని పరామర్శించారు. అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్, టిడిపి నాయకులు యుద్దనపూడి బ్రహ్మరాజు, ధోనిల్లి గంగాధర్ రావు, రవీంద్ర, కరటూరి శరత్, డి.బ్రహ్మరాజు పాల్గొన్నారు

తుపాన్ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గోకవరం

తుపాను కారణంగా ఇల్లు కూలిపోయిన బాధితురాలు పెరుమళ్ల సోమలమ్మ కుటుంబానికి స్థానిక సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్యనారాయణ అండగా నిలిచారు. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం ఆమెను పరామర్శించి కొంత నగదు, బియ్యం, కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో కర్రీ సూరరెడ్డి, బదిరెడ్డి రవి పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వం తరపున మంజూరు చేసిన రూ.10 వేలను వైసిపి నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, చింతల అనిల్ కుమార్, కర్రీ సూరరెడ్డి ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ శశికళ, విఆర్ఎ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రైతులెవ్వరూ అధైర్యపడవద్దు

ప్రజాశక్తి - గోపాలపురం

పొలంలో తడిసిపోయిన వరి పనలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రైతన్నలు అధైర్యపడద్దని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు సూచించారు. తుపాను వల్ల నష్టపోయిన పలు ప్రాంతాల్లోని పంట పొలాలను గురువారం ఆయన ట్రైని కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పర్యటించారు. మండలంలో సుమారుగా 800 హెక్టార్లో వరి, 600 హెక్టార్లలో పొగాకు, 8 హెక్టార్లలో మొక్కజొన్న, నాలుగు హెక్టార్లలో వేరుశనగ, ఆరు హెక్టార్లలో ప్రత్తి పంటలు నీటమునగడం, పడిపోవడం జరిగిందని ప్రాథమిక అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికను అందించినట్లు వ్యవసాయ అధికారి ఎంఎల్ఎకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వెంకట్రావు మాట్లాడుతూ కొవ్వాడ కాలువను వెడల్పు చేసి పూడిక తీయించాలని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు చేపడతామని అన్నారు. తుపాన్ వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పోయేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి కాకులపాటి లలిత, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

విఆర్ఒలకు పంట నష్ట వివరాలను అందివ్వాలి

ప్రజాశక్తి - గోకవరం

నీట మునిగిన వరి పంట వివరాలను ఆయా రైతులు విఆర్ఒలకు అందచేయాలని వ్యవసాయ శాఖ అధికారి రాజేశ్వరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో సుమారు 2,200 ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు చెప్పారు. నష్టం వాటిల్లిన పంటలను లెక్కించడానికి గ్రామస్థాయిలో విఆర్ఒ, ఆర్‌బికె సిబ్బంది ఈ క్రాప్ నమోదు చేసిన విధంగానే నష్టం అంచనాలను రూపొందించేందుకు వస్తారని తెలిపారు. కళ్లాల్లో ఉన్న ధాన్యం మొలక రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. పచ్చి ధాన్యం ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఆరబెట్టుకునే సదుపాయం లేని రైతులు వెంటనే పట్టుబడి పట్టి ఆర్‌బికె దగ్గరికి వెళ్లి వివరాల నమోదు చేసుకోవాలని అన్నారు.

DIRECTORATE OF SCHOOL EDUCATION
MIDDAY MEAL SCHEME
1511/DD/MDM/E-Tender/2023-24 Puducherry, the 7th December 2023.
PROCUREMENT OF MILLETS COOKIES AND MILLETS CHIKKIES
Directorate of School Education, Government of Puducherry, Invites e-tender in two bid system (Technical Bid and Financial Bid) for supply of Millets cookies and Millets Chikkies for provision of evening Millets snacks Scheme in Puducherry, Karaikal, Mahe and Yanam regions. Last date is 18-12-2023. For details visit https://schooledn.py.gov.in & https://pudutenders.gov.in
Sd/- (P.PRIYTARSHNY)
No. 494/DIP/Ad(Press)/2023-24 Director of School Education

వికలాంగులకు అండగా నిలవాలి

వికలాంగుల దినోత్సవంలో మాట్లాడుతున్న జడ్జ్ ప్రత్యూషకుమారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వికలాంగుల పట్ల మనం చూపించే ప్రేమ, అభిమానం వారికి ఎంత మానసిక ధైర్యాన్ని ఇస్తుందని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రత్యూష కుమారి అన్నారు. స్థానిక ఎన్‌విఆర్ ప్రాథమిక పాఠశాలలోని భవిత ఉప కేంద్రంలో గురువారం వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రత్యూషకుమారి మాట్లాడుతూ భవిత సెంటర్‌లో సిబ్బంది పిల్లల పట్ల చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సేవచేయడం అన్నిటికన్నా ఎంతో ఉత్తమ సేవని కొనియాడారు. మామూలుగా బాగున్న పిల్లలకు సేవచేయడం వేరు..ఇలాంటి రుగ్మత ఉన్న పిల్లలకు సేవ చాలా కష్టతరమైనదన్నారు. వికలాంగుల పట్ల వివక్ష చూపడం నేరమన్నారు. వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను తల్లీదండ్రులు వినియోగించుకుని వారిని ఉన్నత విద్యావంతులుగా చేయాలని సూచించారు. అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ..అర్బన్‌లో ఇక్కడ మాత్రమే నాన్ భవిత ఉప కేంద్రం ఉందని, ఈ సెంటర్ లో 36 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులచే కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ స్నేహలత, స్కూల్ హెచ్ఎం డేవిడ్ లివింగ్ స్టన్, దాతలు విక్రమ్ జైన్, రాగిణీ, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ
ఆర్.ఆర్.నగర్, ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్, కాకినాడ
పబ్లిక్ నోటీసు
సి.నెం. 953/2022/కావుడా, తేది: 08-12-2023
ఇండస్ట్రియల్ ల్యాండ్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకై అభ్యంతరాలు / సూచనలు కోరుట
పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఈ క్రింది తెల్పిన హద్దులలో ఉన్న సర్వే నెం. 188/5, 188/6ఎ ఈ క్రింది హద్దుల మధ్య ఉన్న స్థల విస్తీర్ణము ఎ. 7-00 సెంట్లు మరియు 28,328 చ॥మీటర్‌లు పెద్దాపురం మున్సిపాలిటీ ఆమోదిత మాస్టర్ ప్లాన్ జి.ఓ.యం.ఎస్. నెం. 284, యమ్.ఎ.&యు.డి. తేది. 23-05-2003 ప్రకారము ఇండస్ట్రియల్ వినియోగము నుండి రెసిడెన్షియల్ వినియోగానికి భూమి వినియోగాన్ని మార్పు చేయుటకు కొరకు ముసాయిదా నోటీసు జారీ చేయుటకు ప్రభుత్వము వారు సూచనలు జారీ చేసియున్నారు. దీనికి సంబంధించిన జి.టి.పి. నెం. 02/2023/కావుడా, పెద్దాపురం మున్సిపాలిటీ కార్యాలయము నందు పరిశీలన కొరకు లభ్యముగా గలదని, పైన తెలిపిన వినియోగము మార్పు చేయుటపై ఏవిధమైన అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 దినములలోపున స్పెషల్ చీఫ్ సెక్రటరీ టూ గవర్నమెంటు, వెలగపూడి, అమరావతి గారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.
పడమర: ప్రస్తుతం 83-0 నుండి 91-0 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాను రోడ్డు పెద్దాపురం మున్సిపాలిటీ నుండి కట్టమూరు గ్రామం (పెద్దాపురం మాస్టర్ ప్లాను ప్రకారం 100-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
ఉత్తరము: ప్రస్తుతం 25-0 నుండి 33-0 అడుగుల వెడల్పు గల పుంత రోడ్డును గుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రకారం 60-0 అడుగుల వెడల్పు గల రోడ్డుగా ప్రతిపాదించినారు.
తూర్పు: వెదుల వారి భూమి.
దక్షిణం: గొల్లాబత్తుల వారి భూమి, సదరు భూమికి ఆనుకుని ప్రస్తుతము అప్రూవ్డ్ లే-అవుట్ నెం. 1/2017/1062/GUDA/DPMS ఉన్నవి.
సం/- కె.సుబ్బారావు
వైస్ ఛైర్మన్, కావుడా- కాకినాడ

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 1వ అదను జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 4/2023
O.S. No. 292/2022
Between:
Morampudi Seetharamayya @ Ramesh ...DHr
And
Marni Satyaveni ...JDr
సదరు పై నెంబరు గ్రంధమున ఈ దిగువ నుదహించిన షెడ్యూలు ఆస్తికి ది. 21-12-2023 ఉదయం 10.30 గం॥లకు వేలపు యిస్తిహారు వగైరాలకు లోబడి మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట వేలం పాట నిర్వహించబడును. కావున లోకులెల్లరు సదరు వేలం పాట నందు పాల్గొనవచ్చును. ఇతర వివరములకు DHr అడ్వకేట్ ఆఫీసు నందు సంప్రదించవచ్చును.
షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబు-రిజిష్ట్రీ, జి.మేడపాడు గ్రామపంచాయతీ, సర్వే నెం. 463/3, య. 0-45 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు.
తూర్పు: ప్రత్తిపాటి లలితకుమారి గారి భూమి. పడమర: పుంత. దక్షిణం: కడియం శ్రీనివాసరావు గారి భూమి. ఉత్తరం: గుమ్మళ్ళ వెంకట్రావు గారి భూమి. సమస్త ఈజిమెంటు హక్కులతో.
పిటీషనరు/ DHr విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 20,00,000/-
JDr విలువ: NIL
N.S.R.N.CHOWDARY
Advocate & Notary
కాకినాడ Kakinada
ది. 13-11-23 Cell: 9848222565

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 33/2023 in
O.S. No. 750/2011
Between:
Ganisetti Vijaya Veera Venkata Srya Satyanarayana @ Chantibabu ...Plaintiff
AND
Eeda @ Veedhi Kanaka Durga Prasad (died) & Others
2. Veedhi Visalakshi, W/o. late Kanaka Durga Prasad, Hindu, aged 54 years, House wife, D.No. 23-18-167, 3rd Street, Lalithanagar, Ward No.12, Rajahmundry.
3. Veedhi Sudhakar, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 34 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No.12, Rajahmundry.
4. Veedhi Jitendra, S/o. late Kanaka Durga Prasad, Hindu, aged 32 years, D.No. 23-18-167, 3rd Street, Lalitha Nagar, Ward No. 12, Rajahmundry.
...2, 3, 4 Respondents
పై నెంబరు పిటిషన్‌లో 2, 3, 4 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 18-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి బి.శ్రీనివాస్
08-12-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 86/2023, I.A. 88/2023
I.A. 89/2023, I.A. 2/2020
O.S. 117/2018
Between:
పిటీషనరు (వాది): దేగల అబ్బులు
Vs
రెస్పాండెంట్లు (ప్రతివాద్లు):
1) దేగల లాజర్ (died0
2) తిరుమలరెడ్డి కృపమ్మ
3) దేగల కుమారి
4) వడ్లమూడి నాగేశ్వరరావు (died)
5) దేగల లక్ష్మీ
6) వడ్లమూడి బుజ్జమ్మ
7) వడ్లమూడి సన్యాసిరావు
8) వడ్లమూడి కుసుమ
To: రెస్పాండెంట్లు
R-6: వడ్లమూడి బుజ్జమ్మ, W/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం.
R-7: వడ్లమూడి సన్యాసిరావు, S/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
R-8: వడ్లమూడి కుసుమ, D/o. లేటు నాగేశ్వరరావు, డో.నెం. 14-9-12, H/o. మాసా అప్పారావు 1వ వార్డు, శ్రీరామ కాలనీ, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు IA's Sec 5, abatement LRs పిటీషన్లులో 4వ రెస్పాండెంటు చనిపోయినందున 6, 7, 8వ రెస్పాండెంట్లు అయిన మిమ్మల్ని వారసులుగా చేర్చమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లులో 6, 7, 8వ రెస్పాండెంట్లుకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనకుండా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ పేపరు ప్రకటన ఇవ్వబడినది. కాబట్టి ది. 08-12-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లు లగాయితు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును. యిందుమూలముగా తెలియజేయడమైనది.
A.VENKATA RAO
కొవ్వూరు Advocate, Kovvur
ది.01-12-23 Cell: 9440425623

కుల గణనపై సమావేశం

ప్రజాశక్తి - పెరవలి

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి కె.సీతారాంప్రసాద్, ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ ఆధ్వర్యంలో కుల గణనపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులాల వారీగా ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. పలువురి సలహాలు, సూచనలు విన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కుల సంఘల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రకటన
In the Court of the Principal Junior Civil Judge, Tanuku
I.A. 1548/2022 in O.S. 261/2015
Between:
Petitioners/ Plaintiffs:
Yandapalli Satya Tulasi Dhana Lakshmi & Another
Respondents/ Defendants:
Kola Ramulu & Others
Respondent No.3:
Kola Rama Krishna, S/o. Ramulu, Thatched Shed, Near Panchayat Office, Karanam gari Street, Nadupalli - 534475.
పై నెంబర్ గ్రంథములో Petitioner, Plaint, Decree, Judgement లో Schedule Amendment నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు నోటీసు ఆర్డరు వేయగా మీరు రెస్పాండెంట్ నెం.3 నోటీసు తీసుకొనకుండా Evade చేయుచున్నందున ప్రకటన వేసిన లగాయితు 30 రోజులలోగా పై కోర్టు వారి యెదుట హాజరై Vakalat దాఖలు చేయవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.
As per Decree:
Penugonda with in the Sub Registrar of Penugonda.
To be Amended:
Nadupalli with in the sub Registrar of Nidadavolu.
Tanuku D.RADHA
Dt:07-12-23 Advocate, Tanuku

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 44/2019 in
O.S. No. 537/2006
Between:
DHR/ వాది:
శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం, కానూరు తరుపున కార్యనిర్వహణాధికారి
మరియు
JDR/ ప్రతివాది: కోపెల్ల దుర్గారావు
JDR: Kopella Durga Rao, S/o. Satyanarayana, Kanuru, Peravali Mandal, E.G.Dist., A.P. 534 329.
పై నెంబరు వారంటు గ్రంధమునందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అనగా పేపరు ప్రకటన ద్వారా నోటీసులు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
//By Order//
కొండూరి అనంత పద్మనాభం
ఇందుకూరి వెంకట నరసింహరాజు
వాది తరపు న్యాయవాదులు
ది.01-12-23 తణుకు, సెల్: 948193227

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 59/2023, O.S. No. 37/2023
బిట్వీన్:
బోకా మణికంట -వాది
అండ్
భీమవరపు చంటిబాబు -ప్రతివాది
ప్రతివాది అడ్రసు: భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెద మంగియ్య, వయస్సు 62 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.
పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు చంటిబాబు, S/o. మంగియ్య అనే పెదమంగియ్య అనే మీకు కోర్టు సమనులు ఎన్నిమార్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా కోర్టులో ది. 03-01-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట ది. 03-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేవలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
గణపతినగర్, సామర్లకోట
సెల్: 8555051549

పడిపోయినవి
కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణం, నాగమల్లి తోట జంక్షన్, నియర్ లైఫ్ లైన్ హాస్పటల్, డో.నెం. 70-2-148/9 కాపురస్తులు రేవు ధన్‌రాజ్ పాల్ గారి కుమారుడు రేవు ప్రసాద్‌బాబు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై మీ యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా క్లయింటు రేవు ప్రసాద్‌బాబు ది. 06-11-2023న కాకినాడ సినిమా రోడ్‌లో గల ట్రాఫిక్ పోలీసు స్టేషన్ 1 లో డ్యూటీకి అటెండ్ అయ్యి, నా క్లయింటుకు జగన్నాధపురం, మున్సిబ్ గారు జంక్షన్ వద్ద ట్రాఫిక్ డ్యూటీ వేయగా, నా క్లయింటు తన టూ వీలర్ పెట్రోల్ ట్యాంక్ పైన కవర్లో చిన్న నల్ల బ్యాగ్‌లో కాకినాడ తిమ్మాపురం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ గల రెండు చెక్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్, ఎ.టి.ఎం. కార్డ్, H.D.F.C., బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ పెట్టుకొని వెళ్ళినారు. జగన్నాధపురం మున్సిబ్ గారు జంక్షన్ వద్ద డ్యూటీలో సుమారు గంటన్నర తరవాత బండి కవర్‌లో చూసుకొనగా పెట్టిన చిన్న నల్ల బ్యాగ్ లేదు. తరువాత ఎంత వెదికినా దొరకలేదు. సదరు చెక్ బుక్‌లకు సంబంధించిన ఎకౌంటు నంబర్ 10357924002, సుమారు ఈ రెండు చెక్ బుక్‌ల్లో 12 చెక్కు ఉంటాయి.
కావున పైన తెలిపిన చెక్ బుక్కు, బ్యాంకు పాస్‌బుక్, ఎటిఎం కార్డ్, ఆధార్ కార్డ్ ఉన్న చిన్న నల్ల బ్యాగ్ ఎవరికైనా దొరికిన ఎడల వారు ఈక్రింది ఫోన్ నెంబర్లకు తెలియజేయవలెను. అట్లు చేసిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడును.
వందే విజయ్ రాజ్‌కుమార్, అడ్వకేట్
డో.నెం. 18-8-23/1, కో-ఎక్సెల్ ఆఫీస్ వెనుక గణపతినగర్, సామర్లకోట-533440
సెల్: 8555051549